**September 30, 2025**

To
BSE Limited,
1st Floor, New Trading Ring,
Rotunda Building, P.J. Towers,
Dalal Street, Mumbai – 400001,
Maharashtra, India.

BSE Code: **512573**

To
National Stock Exchange of India Ltd.,
Exchange Plaza,
Bandra (East),
Mumbai – 400051,
Maharashtra, India.

NSE Symbol: **AVANTIFEED**

Dear Sir,

**Sub: Publication of Notice in Newspapers in connection with Loss of Share Certificate.**

We enclose herewith copies of Newspaper Clippings published on September 30, 2025, in Financial Express (all editions) and Andhra Prabha (Hyderabad and Visakhapatnam editions), in connection with Loss of Share Certificates.

We request you to kindly take the above on record.

Thanking you,

Yours faithfully,
for **Avanti Feeds Limited**
RAMACHANDRA RAO CUDDAPAH
Digitally signed by RAMACHANDRA RAO CUDDAPAH
Date: 2025.09.30 15:25:38 +05'30'
**C. Ramachandra Rao**
Joint Managing Director,
Company Secretary,
Compliance officer & CFO

Encl: As above

**Corporate Office:** G-2, Concorde Apartments, 6-3-658, Somajiguda, Hyderabad-500082, Telangana State, India.
+91 (40) 23310260 /61 +91 (40) 23311604
www.avantifeeds.com
avantiho@avantifeeds.com

**Registered Office:** Flat No.103, Ground Floor, R Square, Pandurangapuram, Visakhapatnam - 530003, Andhra Pradesh, India.
CIN: L16001AP1993PLC095778

# కుషాయిగూడ పీహెచ్‌సీలో నీటికష్టాలు తీర్చిన కాంగ్రెస్ నేతలు



కాప్రా, సెప్టెంబర్ 29 (ఆంధ్రప్రభ) : కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న నీటి సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ సొంత ఖర్చులతో పరిష్కరించారు. గత కొన్ని నెలల క్రితం పూడిపోయిన బోరును నేతలు మరమ్మతు చేయించారు. వారు కేసింగ్‌తో పాటు బోరును కొత్తగా డ్రిల్ చేయించి, వాటర్ పైపులు, స్టార్టర్ బిగించారు. దీంతో పీహెచ్‌సీలో తీవ్రంగా ఉన్న నీటి కొరత తీరింది. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంసాని సీతారాంరెడ్డి, కొత్త అంజిరెడ్డి, అల్లూరయ్య, సుంకు శ్రీకాంత్ రెడ్డి, చిన్న రెడ్డప్పరెడ్డి బోరును ప్రారంభించారు.బోరు మరమ్మతు చేయించడం పట్ల పీహెచ్‌సీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. పీహెచ్‌సీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాకాల రాజు, ఎస్.కె సలీం, పీరా, దస్తగిరి, దుబాయ్ రావు, రెహమతుల్లా, సత్యనారాయణ, సింగం కిరణ్, మామిడి శీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



మల్కాజిగిరి, సెప్టెంబర్ 29 (ఆంధ్రప్రభ) : నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు.ఈసందర్భంగా ప్రభు అనే లబ్ధిదారుడికి ఎల్‌వోసీ రూపంలో రూ. 2,5లక్షలు, పూలకు 60 వేలు, (అరవై వేల రూపాయలు), భారతికి రూ. 36,వేలు , సౌమ్యకు రూ. 15,వేల ( ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. మొత్తంగా సుమారు రూ. 3,61,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జెకె సాయి గౌడ్, రఘుపతి రెడ్డి, రాజేష్ గౌడ్, శ్రీలత మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్ సర్కిల్ లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాస ప్రాంగణం వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడి పాడారు. దీంతో పాటుగా మచ్చబొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్ లలో సద్దుల బతుకమ్మ సంబురాలను జరుపుకోవడం జరిగింది. - అల్వాల్, ఆంధ్రప్రభ





# మరకత శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో.. అంగరంగ వైభవంగా శరన్నవరాత్రుల వేడుకలు



హోమ నిర్వహణలో సత్యనారాయణశాస్త్రి దంపతులు



శ్రీ మహాసరస్వతి దేవిగా అమ్మవారు

**- మహా సరస్వతి దేవిగా అమ్మవారి దర్శనం**

అల్వాల్, సెప్టెంబర్ 29(ఆంధ్రప్రభ): అల్వాల్‌పట్టణ పరిధిలోని కానాజీగూడ డైరీఫామ్ రోడ్డులో వెలసిన ప్రపంచ ప్రసిద్ధ మరకత శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతోందని ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు డాక్టర్ మెత్కూరు సత్యనారాయణశాస్త్రి వివరించారు. ఈమేరకు సోమవారం ఆలయంలో అమ్మవారు శ్రీమహాసరస్వతి దేవి, విద్యాలక్ష్మీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా శ్రీసరస్వతి, చండీ హోమాలను కన్నుల పండువగా నిర్వహించుకున్నట్లు సత్యనారాయణశాస్త్రి వెల్లడించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటుగా హోమాలను వైభవోపేతంగా భక్తుల సమక్షంలో చేపట్టడం జరుగుతోందని తెలిపారు. దీంతో పాటుగా ప్రతిరోజు సామూహిక కుంకుమార్చనను సైతం మహిళలచే నిర్వహించతలపెట్టడం జరిగిందన్నారు. ఇట్టి పూజల్లో ఆలయ ట్రస్టు ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వచ్చే నెల 7వ తేదీన నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించబోయే శ్రీశ్రీశ్రీ వాల్మీకి జయంతి నిర్వహణ కమిటీ అధ్యక్షునిగా చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోయ నగేష్ నియమితులయ్యారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



యాకత్‌పుర,(ఆంధ్రప్రభ) :


**అవంతి ఫీడ్స్ లిమిటెడ్**

సిఐఎన్:ఎల్16001ఎపి1993పిఎల్‌సి095778
నమోదిత కార్యాలయం : ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, ఆర్ స్క్వేర్, పాండురంగాపురం, విశాఖపట్నం-530 003, ఆంధ్రప్రదేశ్, ఇండియా.
కార్పొరేట్ కార్యాలయం: జి-2, కాన్‌కోర్డ్ అపార్ట్‌మెంట్స్, 6-3-658, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా.
టెలి : 040-23310260/261, ఇ-మెయిల్ : avantiho@avantifeeds.com, వెబ్‌సైట్ : www.avantifeeds.com

**ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువనీయబడిన వివరాల ప్రకారం కంపెనీ యొక్క ఒక్కొక్కటి రూ.1/- ముఖ విలువగల దిగువ తెలిపిన వాటా సర్టిఫికేట్లు పోయినవి / కనిపించుట లేదు అని తెలియజేయడమైనది. డూప్లికేట్ వాటా సర్టిఫికేట్లు జారీచేయుటకు వాటాదారు దరఖాస్తు చేసి ఉన్నారు, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 రోజుల లోపల **ఎటువంటి అభ్యంతరాలు** స్వీకరించబడని ఎడల దీనికి సంబంధించి డూప్లికేట్ వాటా సర్టిఫికేట్లు జారీచేయుటను మేము పరిశీలించగలము.

| ఫోలియో నెం. | పేరు | ఈక్విటీ వాటాల సంఖ్య | సర్టిఫికేట్ నెం.(లు) | డిస్టింక్టివ్ నెం.(లు) | |
|---|---|---|---|---|---|
| AIL800172 | విక్రమ్ తల్వార్ | 21000 | 272527 | 89096161 | 89117160 |
| | | 10500 | 372527 | 135378501 | 135389000 |

**అవంతి ఫీడ్స్ లిమిటెడ్** కొరకు
సం/- సి. రామచంద్ర రావు
జెఎండి, సిఎస్ & సిఎఫ్ఓ
డిఐఎన్ : 00026010

ప్రదేశం : హైదరాబాద్
తేది : 29.09.2025



**ICICI Bank** శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, వీధి నెం.1, బేగంపేట, హైదరాబాద్-500016

**బహిరంగ ప్రకటన - హామీగల ఆస్తి యొక్క అమ్మకం కొరకు టెండరు కం ఇ-వేలం**

**(రూల్ 8 (6) నకు నిబంధన చూడండి)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నకు నిబంధనతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు)కు తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జీ చేయబడిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినందున, దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" పద్ధతిన విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత (లు)/ సహ రుణగ్రహీతలు / గ్యారంటార్ల పేరు / రుణ ఖాతా నెం. | ఏవేని తెలిసిన రుణభారాలతో హామీగల ఆస్తి(లు) యొక్క వివరాలు | చెల్లించవలసిన మొత్తం | రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావతు | ఆస్తి పరిశీలన తేదీ మరియు సమయం | ఇ-వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) |
| 1. | శ్రీమతి సిలారపు అరుంధతి (రుణగ్రహీత) దుడ్డు ప్రేం కుమార్ (గ్యారంటారు) ఖాతా నెం. LBHYD00006365377 | లక్ష్మీనారాయణ కాలనీ, సుభాష్ నగర్, అల్వాల్ మునిసిపాలిటీ, ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ క్రింద అల్వాల్ సర్కిల్, అప్పటి మల్కాజిగిరి మండలం, రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం కొత్తగా ఏర్పాటయిన అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద సర్వే నెం.లు 410 & 411 లో ప్లాట్ నెం.27 పై పిటిఐఎన్ నెం. 1160114431 (పాత నెం. 29-39/3), మునిసిపల్ నెం.1-30-441/ఎస్3 కలిగిన ఆవరణలలో (మొత్తం 322 చ.గ.ల భూమిలో) 35.00 చ.గ.లు లేదా 29.26 చ.మీ.ల విస్తీర్ణంగల భూమి అవిభాజ్య వాటాతోపాటు 1042 చ.అ.ల నిర్మిత ఏరియాతో "శివ సాయి నిలయం"గా పిలవబడే భవనములో 2వ అంతస్తులో నెం.203 కలిగిన నివాస యూనిట్ యావత్తూ. మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్ & యూనిట్ నెం.201. | రూ. 34,35,837.84/- (సెప్టెంబర్ 24, 2025 నాటికి) | రూ. 25,00,000/- / రూ. 2,50,000/- | అక్టోబర్ 08, 2025న ఉ॥11.00 గం.ల నుండి మ॥12.00 గం.ల వరకు | అక్టోబర్ 22, 2025న ఉ॥10.30 గం.ల నుండి ఉ॥11.30 గం.ల వరకు |
| 2. | శ్రీ కూకట్ల సుధాకర్ (రుణగ్రహీత), శ్రీమతి కూకట్ల స్వప్న (సహ రుణగ్రహీత) ఖాతా నెం. LBHYD00005265407 | జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల బ్లాక్ నెం.10 కలిగి సర్వే నెం.లు 67, 68 & 69లో స్ప్రింగ్ ఫీల్డ్స్ ప్లాట్ నెం.లు 66, 67 మరియు 68 కలిగి "సాయి గౌతమి రెసిడెన్సీ" భవన సముదాయంలో మొత్తం భూమి 800చ.గ.లలో 30చ.గ.లలో అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణంతో పాటు కామన్ ఏరియాతో సహా సూపర్ నిర్మిత ఏరియా యొక్క పైకప్పుల విస్తీర్ణం 1022చ.అ.లు మరియు కాలమ్స్, బీమ్స్‌తో 4వ అంతస్తులో డోర్ నెం.02-133/2/66/405, పిటిఐ నెం.1150603365 కలిగిన ఫ్లాట్ నెం.405 పూర్తిగా. మరియు సరిహద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, (రోడ్డు), పడమర :5' కారిడార్ మరియు ఫ్లాట్ నెం.404, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై. | రూ. 36,03,859.75/- (సెప్టెంబర్ 23, 2025 నాటికి) | రూ. 30,00,000/- / రూ. 3,00,000/- | అక్టోబర్ 09, 2025న మ॥03.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు | అక్టోబర్ 22, 2025న ఉ॥10.30 గం.ల నుండి ఉ॥11.30 గం.ల వరకు |

మా వేలం ఏజన్సీ మాటెక్స్ టెక్నాలజీస్ యొక్క వెబ్‌సైట్ (https://assets.matexauctions.com) పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. **అక్టోబర్ 21, 2025న సా॥ 05.00 గం.ల లోపు** మొత్తం బాకీలతో పాటు తదుపరి వడ్డీని చెల్లించుటకు తనఖాదారులు/ నోటీసుదారుకు చివరి అవకాశం ఇవ్వబడుచున్నది. విఫలమైన ఎడల పై షెడ్యూలు ప్రకారం హామీగల ఆస్తి విక్రయించబడును. ఆసక్తిగల బిడ్డరు (లు) **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, వీధి నెం.1, బేగంపేట, హైదరాబాద్- 500016** వద్ద బయనా సొమ్ము ధరావతు (ఇఎండి), డిమాండ్ డ్రాఫ్ట్ (డి.డి.) (కాలం ఇ చూడండి) వద్ద **అక్టోబర్ 21, 2025న** సా॥ 5.00 గం॥ల లోపు సమర్పించవలెను మరియు దీని తరువాత ఇఎండి చెల్లింపు యొక్క రుజువు నిమిత్తం బ్యాంక్ స్వీకరణ డి.డి యొక్క స్కాన్ ఇమేజ్‌తో పాటు **అక్టోబర్ 21, 2025న సా॥5.00గం॥ల లోపు** పైన పేర్కొనబడిన వెబ్‌సైట్ ద్వారా మాత్రమే వారి ఆఫర్లను సమర్పించవలసి ఉంటుంది. ఒక వేళ భావి బిడ్డర్(లు) వెబ్‌సైట్ ద్వారా వారి ఆఫర్లను సమర్పించడంలో విఫలమైతే టెండరు డాక్యుమెంట్ల యొక్క సంతకం చేసిన కాపీని **అక్టోబర్ 21, 2025న సా॥5.00గం॥ల లోపు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, వీధి నెం.1, బేగంపేట, హైదరాబాద్-500016** వద్ద సమర్పించవలెను. బయానా సొమ్ము ధరావతు డి.డి/పిఓను హైదరాబాద్ వద్ద చెల్లించబడేలా "ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్" వారి పేర జాతీయం చేయబడిన/షెడ్యూల్ బ్యాంక్ నుండి తీయాలి.
తనిఖీ, ఇ-వేలం యొక్క నియమనిబంధనలు లేదా టెండర్లు సమర్పించుటకు సంబంధించి ఏవేని తదుపరి వివరణల కొరకు దయచేసి 9326713629/8008999536 పై ఐసిఐసిఐ బ్యాంక్ ఉద్యోగిని సంప్రదించగలరు.
మార్కెటింగ్ ఏజెన్సీలు 1. మాటెక్స్ టెక్నాలజీస్ మరియు 2. మెస్సర్స్ కార్‌దేఖో వారిని కూడా ఈ ఆస్తి అమ్మకం నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని దయచేసి గమనించగలరు.
ఎలాంటి కారణం చూపకుండా ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించుటకు అధీకృత అధికారికి హక్కు కలదు.
అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు దయచేసి www.icicibank.com/n4p4s వద్ద దర్శించండి.

తేది : సెప్టెంబర్ 30, 2025
ప్రదేశం : హైదరాబాద్

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్